తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 03 ఆగష్టు 2025 | పేజీలు : 8


## ఆర్మూర్ జనహిత పాదయాత్ర

# గ్రాండ్ సక్సెస్



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కార్యచరణ ప్రారంభం

ఆర్మూర్ రాజకీయ చైతన్యం ఉన్న ప్రాంతం

ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**ఆర్మూర్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** అన్నివర్గాల ప్రజలకు ప్రాధాన్యతనిస్తూ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి కార్యచరణ మొదలు పెట్టామని ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,అన్నారు. ఆర్మూర్ పట్టణంలో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు బైపాస్ రోడ్డు నుండి పెర్కిట్ వరకు జరిగిన జనహిత పాదయాత్ర విజయవంతంగా పూర్తయింది. సాంస్కృతిక కార్యక్రమాలతో,డప్పుల చప్పులతో,బాణా సంచాలతో అతిరథ కాంగ్రెస్ నాయకులకు సాదర స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. కాలినడకన సాగిన మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్ర పెర్కిట్ వరకు దిగ్విజయంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే జనహిత పాదయాత్ర చేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణను దేశానికి మోడల్ గా చూపుతున్నారని చెప్పారు. ప్రాణ త్యాగాల ఫలితంగా సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చిందన్నారు. 6 గ్యారంటీల్లో మెజారిటీ శాతం పథకాలను అమలు చేస్తూ మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. రేషన్ కార్డులు, పేదోడికి సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కటి అమలు చేస్తున్నామన్నారు. ప్రజా జీవితంలో మిగతా 7లో

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో ఆకస్మిక తనిఖీలుచేసిన కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రతీ పాఠశాల, హాస్టళ్ళు, గురుకులాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ధర్పల్లి మండలం ఒన్నాజిపేట్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. అలాగే, ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో గల అంగన్వాడి కేంద్రాలను, సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రవేశాలు, హాజరవుతున్న వారి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇంకనూ ఏమైనా వసతులు అవసరం ఉన్నాయా అని ప్రధానోపాధ్యాయులను అడిగారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఎరువుల గిడ్డంగులలో అందుబాటులో ఉన్న నిల్వలు స్టాక్ రిజిస్టర్ లోని వివరాలకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వెంటదివెంట ఇండెంట్ పెట్టి ఎరువుల నిల్వలను తెప్పించుకోవాలని సొసైటీల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను ప్రతి చోటా తప్పనిసరిగా ప్రదర్శించాలని, శాశ్వత ప్రాతిపదికన బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నందున, ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎల్లారెడ్డిపల్లిలో ఒకే ప్రాంగణంలో మూడు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్, ఎందుకు ఒకేచోట నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గదులు ఒకేచోట అందుబాటులో ఉన్నందున ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని స్థానిక అధికారులు తెలిపారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ రజితను ఆదేశించారు. కాగా, ఎల్లారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.





## రైతును రారాజును చేయడమే

# మోదీ లక్ష్యం

టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తా

చొప్పదండిలో సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి



**చొప్పదండి, ఆగస్టు 2 (జనం సాక్షి ):** రైతును రారాజు చేయడమే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం అని ఆ దిశగానే కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి ,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్ లో చేసిన ప్రసంగాన్ని బండి సంజయ్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లకుపైగా సొమ్మును మిగతా7లో

## బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులుగా చంటీ



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం బోధన్ నియోజకవర్గం అధ్యక్షులుగా నవీపేట్ కు చెందిన చంటీని నియమిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెను సంతోష్ కురుమ తెలియజేశారు. ఈ సందర్బంగా శనివారం నాడు బోధన్ పట్టణంలో నియామక పత్రంను అందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చంటీ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్న బీసీ సంఘం జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర నా వంతుగా పోరాటం చేస్తానని తెలిపారు. నియామక పత్రం అందజేసిన వారిలో బీసీ నేతలు రవిశంకర్ గౌడ్, మహమ్మద్, కోర్బ శ్రీకాంత్, రమణ, సాయిలు ఉన్నారు.

## సాలూర మండలంలో ఘనంగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలో ని అన్ని గ్రామాలలో శనివారం మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 75వ జన్మదినాన్ని సాలూర మండల అధ్యక్షులు మందర్న రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సాలూర మండల కేంద్రంతో పాటు హున్స గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా గ్రామాల్లో కేక్ కట్ చేయడంతో పాటు విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందర్న రవితో పాటు సాలూర సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్లె రమేష్, కేజీ గంగారాం, ఖాజాపూర్ అశోక్, శ్రీనివాస్ రెడ్డి, డిస్కో సాయిలు, బిహారి, రవి, కుమ్మన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, స్వామి గౌడ్, రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో రెండో శనివారం ప్రత్యేక పూజలు



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** బోధన్ పటణంలోని శ్రీ మారుతి మందిరంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని రెండో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అలాగే స్వామివారి దివ్య అలంకరణను ఆలయ అర్చ కులు ప్రవీణ్ మహారాజు ఆధ్వర్యంలో ఆకు పూజలు నిర్వహించారు. అనంతరం బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వీడిసి చైర్మన్ గంగాధర్ పట్వారి చేతుల మీదుగా ఆలయ చైర్మన్ గుండెడి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన విష్ణువర్ధన్ రెడ్డి



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శని వారం హైదరాబాదులోని నివాసంలో బోధన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కలిసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అబి.వృద్ధి కోసం నిరంతర పాటుపడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముమ్ముందు మరిన్ని ఉన్నత పదవులను చేపట్టడంతో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అందించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 2( జనంసాక్షి ):** రానున్న స్థానిక ఎన్నికల్లో మండలములోని ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ముస్తాబాద్ మండల కేంద్రంలో మాతృశ్రీ గార్డెన్లో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశంలో బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు జెడ్పిటిసి ఎంపీటీసీలు, సర్పంచి ఎన్నికల్లో గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ నియమించిన అభ్యర్థులను గెలిపించాలని అందుకు అవసరమగు కార్యాచరణ రూపొందించుకొని విజేయడంకా మోగించాలని ఆయన అన్నారు ,కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి ఆయా సమయాల్లో తగిన గుర్తింపు ఇస్తుందని అందుకు అనుగుణంగా స్థానిక ఎన్నికల్లో విజయడంకా మోగించడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే ప్రభుత్వ పథకాలను గడపగడపకు తెలియజేస్తూ ఓటల్లను కాంగ్రెస్ వైపు మళ్లించేందుకు కృషి చేయాలని కోరారు, ప్రభుత్వము ప్రకటించిన హామీలను అంచలంచలుగా అమలు చేస్తుందని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అధికారము కోసం ఆరాటపడుతూ పనిచేసే ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడం కోసం నిందిస్తూ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని అవి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గడపకు రేషన్ కార్డు అందిస్తుంటే ఓర్వలేక పోతుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తే పని లేక తిరుగుతున్నారని నిందిస్తున్నారు 200 యూనిట్ల విద్యుత్తును పేదలకు అందిస్తుంటే సహించడం లేదని, అర్హులైన పేదలందరికీ 500 కే సిలిండర్ అందజేస్తే అందడం లేదని, రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తే రుణమాఫీ కాలేదని ఇలా ప్రభుత్వం చేసే ప్రతి పనిని విమర్శిస్తూ బదనము చేయడమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కంకణం కట్టుకొని లేనిపోని దిగజారుడు ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం కలిగిందని ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయక ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామన్నారు, సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ దే ఏ ప్రభుత్వం చేయని సాహసం ప్రజల కోసమే చేస్తుంది, ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీకి కంటికి రెప్పలా చూసుకుంటుంది, ప్రతి కార్యకర్త కష్టపడి వాటికోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఛలో గోవా పోస్టర్ ఆవిష్కరణ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం ఈ నెల 7న గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబీసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు.అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ.. గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సారది ద్యాధుల శీనన్న నాయకత్వంలో మనం పోరాడి వెనక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ డే సందర్బంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో.. అఖిలభారత మేమెంతో.. మాకంతా.. హాలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్‌లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో ఘనంగా ఫారెస్ట్ డే వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జనంసాక్షి) :** విద్యార్థులకు సృజనాత్మకంగా బోధించడం ద్వారా వారు పలు విషయాలను నేర్చుకోవడానికి ఉత్సాహం ప్రదర్శించడంతోపాటు విషయపట్ల సమగ్ర అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక మంకమ్మతోట లోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి "ఫారెస్ట్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు పలు విషయాల పట్ల విశ్లేషణాత్మకంగా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉందని ముఖ్యంగా సమాజంలో ప్రభావితం చేసేటువంటి అంశాల గురించి వారికి తప్పనిసరిగా తెలియ చేయాలని కోరారు. ప్రభావిత అంశాలలో ఒకటైన అడవుల గురించి విద్యార్థుకు స్పష్టంగా తెలియజేయడంతో పాటు అడవిలో కలిగే లాభాల గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేయాలని అడవుల ప్రభావాన్ని ఏ విధంగా ఉంటుందో పలు కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు స్పష్టంగా తెలియజేసి ఆసక్తిని పెంచాలని కోరారు. పలు రకాల ఫలాలను వనరులను కల్పించేది అడవులేనని, అడవుల వలన నీటి సంరక్షణ జరుగుతుందని, ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన వాయు కాలుష్యం నుండి రక్షిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, దేశ ఆర్థిక వనరులను పెంపొందించిన వారవుతారని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమల స్థాపన వలన అడవుల శాతం తరుగుతున్నదని ఇది చాలా విచారకరమైన విషయం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ అడవులను సంరక్షించడానికి పాటుపడాలని, ప్రభుత్వానికి చేయుతగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు కార్యక్రమాలు ముఖ్యంగా అడవి రాజులు, అడవి చేస్తుంది జీవితం నాటికలు చాలా ఆకట్టుకున్నాయని ముఖ్యంగా విద్యార్థులు ఆలపించిన పలు వృక్షాల గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా పాఠశాల ప్రాంతాన్ని అందంగా వివిధ వృక్షాల రూపాలలో అలంకరించారు. పలువురు విద్యార్థులు పలు జంతువుల, వృక్షాల ఆకారాలలో దుస్తులు ధరించి సందడి చేశారు.

## మల్లాపూర్ నూతన ఏపీఎంగా బైండ్ల రమేష్



**మల్లాపూర్, ఆగస్టు02 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని స్థానిక ఐకేపీ సెర్ఫ్ కార్యాలయంలో మల్లాపూర్ మండల నూతన ఏపీఎంగాబైండ్ల రమేష్ శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. అలాగే మల్లాపూర్ లో పనిచేస్తున్న ఏపీఎం మల్యాల కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సెర్ఫ్ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు, ప్రజల సమిష్టి సహకారంతో మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మంత్రికి కృతజ్ఞతలు మాజీ జెడ్పిటిసి నాగినేని



**ముత్తారం ఆగస్టు 02(జనంసాక్షి) :** ముత్తారం మండలం శత్రాజ్ పల్లి గ్రామ ప్రజలు రైతులు విద్యుత్ సరఫరాలతో ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో మాజీ జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం రోజున మంత్రి నియోజక వర్గ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో శత్రాజ్ పల్లి సబ్ స్టేషన్ కి మూడు కోట్ల 40 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రజల సమస్యలపై స్పందించి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మాజీ జెడ్పిటిసి జగన్మోహన్రావు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చొప్పదండి, ఆగస్టు 2 (జనంసాక్షి):** చొప్పదండి గ్రీన్ మార్కెట్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొల్లూరి ఆనందం, ఉపాధ్యక్షుడుగా యాంసాని సాంబమూర్తి, మాదూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్) , కోశాధికారిగా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి గా సూర రమేష్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొల్లూరు ఆనందం మాట్లాడుతూ గ్రీన్ మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క సభ్యునికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి) :** మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన రూ.3.50 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి శనివారం జిల్లా కలెక్టరేట్ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రూ.10వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆగస్టు రెండోవారం నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రవంతి, గౌరవాధ్యక్షురాలు సాయమ్మ, కార్యదర్శి చక్రపాణి, హనుమాన్లు, గంగామణి, విజయలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి) :** జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న నిరాహార దీక్షకు వెళ్లకుండా పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుని ఆయా పోలీస్స్టేషన్లకు తరలించారు. నగరంలో బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాశ్, సుజిత్ సింగ్ ఠాకూర్లను నాలుగో టౌన్ పోలీస్స్టేషన్కు తరలించారు. నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిర్పరాజు, అగ్గు సంతోష్, చింతకాయల రాజు, సదానందను రెండో టౌన్ పోలీస్స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్సెల్ కన్వీనర్ మధుసూదన్ రావు, కో-కన్వీనర్ పులి జైపాల్ మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ రాష్ట్రంలో పోలీసు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్కు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఆలయానికి ఆవు అందచేత



**పిట్లం,ఆగస్ట్02(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని గడి ముందర హనుమాన్ ఆలయానికి గ్రామస్థులు శనివారం ఆవును అందచేశారు.ఆలయ అర్చకుడు శేఖర్ పంతులు గోమాతకు పూజ చేశారు.అనంతరం గ్రామస్థులు వర్షాలు సంవృద్ధిగా పడాలని 11హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నారు.పిట్లం నుండి తిమ్మనగర్ గ్రామం మీదుగా ఎంపల్లి హనుమాన్ ఆలయం వరకు ద్విచక్ర వాహనాలపై హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నట్లు తెలిపారు.వర్షాలు సంవృద్ధిగా కురిసి,పాడి పంటలు పండాలని హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నట్లు తెలిపారు.

ఏమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి

## శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప శ్రీనివాస్



**ఆర్మూర్, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, మంత్రివర్గంలో చోటు దక్కాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

- లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందచేత



**పిట్లం,ఆగస్ట్02,(జనంసాక్షి) :** మండల పరిధిలోని తిమ్మనగర్ తాండలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని తెలిపారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందచేయడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురవంత్ రెడ్డి,బంజార మండల అధ్యక్షుడు రాజు, పండరి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో తల్లిపాల వారోత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి):** దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేక్రియాల్ అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలింతలు గర్భిణీ స్త్రీలను ఆహ్వానించారు. తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ఆదేశానుసారం ఈ నెల 1 నుండి 7 వరకు వారం రోజులపాటు నిర్వహిస్తామన్నారు. తల్లిపాలు శిశువులకు అత్యంత పోషకమైన ఆహారమని అంగన్వాడీ టీచర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ శైలజ, గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డులు

## లబ్ధిదారులకు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, ప్రభుత్వం చేస్తున్న పథకాల అమలు గురించి వివరించారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- పాఠశాలల బందుకు పిలుపునిచ్చిన ట్రస్మా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** వేములవాడలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న,గుర్తింపు లేని ఆరు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రస్మా నాయకులు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా సోమవారం నుండి ప్రైవేటు పాఠశాలల బందుకు పిలుపునిచ్చి మూసివేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ల ద్వారా సంబంధిత పాఠశాల యజమాన్యం మెసేజ్లు చేశారు.అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను పలు మార్లు కలిసి వినతి పత్రాలు అందించినట్లు ట్రస్మా నాయకులు తెలిపారు. సంబంధిత పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించినప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకవడం లేదని ఉద్దేశంతో పాఠశాలలు మూసివేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కోరారు. పాఠశాలకు అనుమతులు లేవంటూ ఒకపక్క ఫిర్యాదు చేస్తుండగా నూతనంగా ఏర్పడిన పాఠశాలల యజమాన్యం అనుమతుల కోసం జిల్లా అధికారులకు దరఖాస్తు చేసుకున్నామని అక్కడ ఫైల్ పెండింగ్ లో ఉన్నాయని చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం జిల్లా విద్యాధికారి పాఠశాలలను తనిఖీ చేసి వెళ్లారు. పాఠశాలల వ్యవహారం ఎక్కడ వరకు వెళ్తుందో వేచి చూడాల్సిందే.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేటలో

## ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2025-2026 విద్యా సంవత్సరంనకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ నందు 1వ తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశానికిగాను జిల్లాకు కేటాయించిన 2 సీట్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేయు బాల బాలికలు 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్య జన్మించి ఉండవలెనని ఆసక్తి ఉన్న ఎస్సీ విద్యార్థులు, కుల ఆదాయ, పుట్టిన తేదీ, స్థానికత పత్రాలు జత చేసి ఈనెల 8వ తేదీ ల్లోగా జిల్లా కలెక్టరేట్లో గల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 3న బాంసెఫ్ జిల్లా కమిటీ ఎన్నికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** ఈ నెల 3న ఉదయం నుండి సాయంత్రం వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కర్షక్ బీఈడీ కాలేజీలో బామ్ సేఫ్ అనుబంధ సంఘాలైన భారతీయ విద్యార్థి మోర్చ, భారతీయ యువ మోర్చా, భారత్ ముక్తిమోర్చ,భారతీయ కిసాన్ మోర్చా, జిల్లా కమిటీ ఎన్నికలు కలవని ఈ కార్యక్రమానికి భామ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుబాసి నరేందర్, రాష్ట్ర అధ్యక్షులు రేవల్లి శంకర్, రాష్ట్ర కన్వీనర్ రవితేజ, రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్, బివిఎం రాష్ట్ర నాయకులు రఘువీర్, భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య, ఫుల్ టైమర్ రవీంద్రమాలి.తదితరులు హాజరవుతున్నారు కాబట్టి సమయం ఉదయం సాయంత్రం వరకు మధ్యాహ్నం అన్ని కమిటీల పరిచయము పని విధానం బామ్ సేఫ్ 12వ రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కార్యక్రమం పై చర్చ కర్షక్ బి.ఎడ్ కాలేజ్ లో నిర్వహించబడుతుందని ప్రతి ఒక్కరు అన్ని అనుబంధ సంఘాల కార్యకర్తలు యువకులు మేధావులు సకాలంలో హాజరు కాగలరని మనవి సంబంధిత నాయకులు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

## ఈ నెల 4న నిజామాబాద్కు తారిక్ అన్సారీ రాక

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి) :** తెలంగాణ మైనారిటీస్ కమిషన్ గౌరవ అధ్యక్షులు తారిక్ అన్సారీ ఈనెల 4 తారీఖున నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నారు. అయన ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ తో సమావేశం నిర్వహించడం జరుగుతుంది.

ఎడపల్లి మండలం పోచారంలో

## మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎడపల్లి, ఆగస్టు 2 ( జనం సాక్షి ) :** ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నీరడి రవి కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాలుర సహకార

## సంఘంను సందర్శించిన జిల్లా వ్యవసాయశాఖ



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘంను శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మేకల గోవింద్ సందర్శించారు. ఈ సందర్భంగా యూరియా నిల్వల గురించి ఆరా తీసియూరియా లభ్యత, నిల్వలు, అమ్మకాల వివరాలు తెలుసుకున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. స్టాక్ బోర్డులు సరిగా ప్రదర్శించాలనీ, రికార్డులు సముచితంగా నిర్వహించాలనీ సూచించారు. అవసరమైనన్ని యూరియా టన్నులు వెంటనే సరఫరా చేయాలని మేకల గోవింద్ ఆదేశించారు. ఆయన వెంట సాలూర మండలం వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత, సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు తదితరులున్నారు.

## మద్దెల రాజయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు



**ముత్తారం ఆగస్టు 02(జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మద్దెల రాజయ్యను ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామస్తులు శనివారం రోజున ఘనంగా సన్మానించారు.ఏఎంసి వైస్ చైర్మన్ స్వగృహానికి వెళ్లి కాంగ్రేస్ పార్టీ నాయకులు గ్రామస్తులు కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను వైస్‌చైర్మన్‌గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలే అమృతంతో సమానం

- **అంగన్వాడి టీచర్ మేఘమాల**



**రాయికల్ ఆగస్టు 2(జనంసాక్షి):** రాయికర్ మండలం అల్లిపూర్ గ్రామంలో అంగన్వాడి 2వ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి టీచర్, మేఘమాల, మాట్లాడుతూ..ఆగస్టు మాసంలో 1/08/25 నుండి 7/08/25 వరకు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ప్రతి తల్లి పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలి ఈ ముర్రుపాలు అమృతంతో సమానం అదేవిధంగా ప్రతి గర్భిణి మూడు నెలల్లోపు అంగన్వాడీ లో నమోదు చేయించుకొని ప్రసవం అయిన ఆరు నెలల వరకు అంగన్వాడీలో లబ్ది పొందడం జరుగుతుంది. ప్రతిరోజు గర్భిణీ స్త్రీ కి గుడ్డు పాలు, ఇవ్వడం జరుగుతుంది. 9నెలల బిడ్డ వరకు వివిధ రకాల టీకాలు ఇవ్వడం జరుగుతుంది. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని అన్నారు. అలాగే మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని అన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తిని మెరుగు పరచడానికి తోడ్పడతాయి. ప్రతి తల్లి బిడ్డ అంగన్వాడీ లో ఇచ్చే పౌష్టికాహారాన్ని బాలామృతాన్ని స్వీకరించాలి అని సూచించారు. ప్రతి బిడ్డ బరువు, ఎత్తు, కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సుజాత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, బిడ్డలు పాల్గొన్నారు.

# జాతీయ జెండా రూపకర్తకు ఘన నివాళులు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి):** భారత పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 149 వ జయంతి వేడుకలను శనివారము వేములవాడ మున్సిపల్ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మహాత్మా గాంధీ సమకాలికుల్లో ఒకరన్నారు. వెంకయ్య 1876 ఆగస్టు 2 న కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారని, స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎన్నో జాతీయ పతాకాలు వినియోగించారన్నారు.పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తిస్తూ 1921 విజయవాడలో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారన్నారు.గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తు చేర్చారని,స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోకుని ధర్మ చక్రం చేర్చారన్నారు.19 ఏళ్ల వయసులోనే వెంకయ్య బ్రిటిష్ ఆర్మీలో చేరి ఆఫ్రికాలో ఆంగ్లో- బోయర్ యుద్ధంలో పాల్గొన్నారని, పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడు, జియాలజిస్ట్, రచయిత కూడా. 2011- 44 వరకు బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో భూగర్భశాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారని, 1924 నుంచి 1944 వరకు నెల్లూరు మైకా గురించి పరిశోధనలు చేశారని, బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గురించి తల్లి రాయి అనే పుస్తకం రాశారన్నారు. 1916లో భారతదేశానికి ఒక జాతీయ పతాకం అనే పుస్తకాన్ని రచించారని, ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారని, బెజవాడ వేదికగా 1921లో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ వెంకయ్య నుసమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు, మధ్య రాట్నం గల ఒక జెండాను రూపొందించాలని కోరారన్నారు. మహాత్ముడు సూచనలతో జెండా రూపొందించగా సత్యం అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయపడ్డారని, దీంతో ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి పతాకాన్ని దేశానికి అందించాడన్నారు. మధ్యనున్న రాట్నం గ్రామీణ జీవనాన్ని, రైతు కార్మికత్వాన్ని స్ఫురింపజేస్తుందని, కార్మిక , కర్షకులపై ఆధారపడిన భారతదేశం సత్యం అహింసలను ఆచరించడం తో సుభిక్షంగా ఉంటుందని మన ఆశయమని, ఆ ఆశయ చిహ్నమే మన త్రివర్ణ పతాకమని, ఆగష్టు 2న ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ వివక్షను రూపుమాపేందుకు కిషోర బాలికలు కృషి చేయాలి

- **జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిని కె రసూల్ బి**




**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** లింగ వివక్షను రూపుమాపేందుకు కిషోర బాలికలు కృషి చేయాలని అందులో భాగంగా ప్రభుత్వం అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే రసూల్ బి స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ వారి ద్వారా శనివారం బోధన్ లయన్స్ క్లబ్ లో ఎంపిక చేసిన పాఠశాల నుండి వచ్చిన కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధికారిని ఎస్.కె రసూల్ బి మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావోలో భాగంగా కిశోర బాలికలకు ఆడపిల్లల ప్రాముఖ్యత లింగ వివక్షత అంటే అంశాలపై అవగాహన కల్పించడంతోపటు వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్లను అందించడంతోపాటు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో నిర్ణయం ఎలా తీసుకోవాలి అనే విషయాల పైన సైతం బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని పిడి స్పష్టం చేశారు. అలాగే డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీహరి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ పిల్లలకి చైల్డ్ రైట్స్, స్కిల్స్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్, పబ్లిక్ స్పీకింగ్, కెపాసిటీ బిల్డింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, జెండర్ ఈక్వాలిటీ, పోక్సో ఆక్ట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, బై స్టాండర్డ్ ఇంటర్వెన్షన్, ఓరియంటేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్ గోల్ సెట్టింగ్స్, సాఫ్ట్ స్కిల్స్, ఎఫెక్టివ్ టైం మేనేజ్మెంట్ వంటి వాటిపైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ సిడిపిఓ పద్మ, సూపర్వైజర్లు నందిని, రాధిక, శ్రీలత, మణి, గోపిలక్ష్మి, కొమరవ్వ, విజయరాణి, సౌజన్య, గంగవేణి, సావిత్రి, ఆసియా, జూనియర్ అసిస్టెంట్ అర్జున్, డాటా ప్రో డిస్టిక్ కో ఆర్డినేటర్ లహరి, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, డిహెచ్ డబ్ల్యు టీం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, జెండర్ స్పెషలిస్ట్ కవిత, పోషణ అభియాన్ బిసి నరేష్, జిల్లా పరిషత్ పాఠశాల బీటీనగర్, తట్టికోట్, శక్కర్ నగర్, రాకాసీపేట్, కల్దుర్కి, పెగడాపల్లి, జలాల్ పూర్, వర్ని, వడ్డేపల్లి, కోటగిరి, హంగర్గ ఫారం, రెంజల్, దూపల్లి, బాలికలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి

## క్రిందపడి గాయాల పాలైన గీత కార్మికుడు

- **పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలింపు**
- **సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్**



**జమ్మికుంట, ఆగస్టు 2 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు.దినసరి వృత్తిలో భాగంగా ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్, కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బాధితున్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులో చికిత్స నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీత కార్మికున్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ కోరారు.

## అంగన్వాడీలలో తల్లిపాల వారోత్సవాలు





**ముత్తారం ఆగస్టు02 (జనంసాక్షి ) :** ముత్తారం మండలం పోతారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం రోజున అంగన్వాడి టీచర్ శోభరాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అని ఆమె చెప్పారు.బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు.వీటి ద్వారా బిడ్డకు అతిముక్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు.తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా,అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి,ఆశా వర్కర్లు జ్యోత్స్న,పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్,తోపాటు పాఠశాల హెచ్ఎం సతీష్ తోపాటు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి

**గాంధారి, ఆగస్టు2 (జనంసాక్షి) :** గాంధారి మండలంలోని మాధవపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రావు, తండ్రి చందర్ రావు, (35) యువకుడు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య మంజుల,లకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భాస్కర్ రావు, మృతితో



గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 21.7.25 నాడు రాత్రి అందాల ఏడు గంటల 40 నిమిషాలకు మాధవపల్లి కి చెందిన భాస్కరరావు, తన బైక్ నెంబర్ ఏపీ 25. ఏ ఎన్.8049 బైక్ పై వెళుతూ ఉండగా మాధవ పల్లి వైపునుండి వస్తున్న ఆటో నెంబర్. టీఎస్01. యూఏ.7463 గల ఆటో డ్రైవర్ అతివేగంతో నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి గాంధారి శివారులో గల హిందుస్థాన్ పెట్రోల్ పంపు దగ్గర్లో బైకు నడుపుతున్న ఈ ప్రమాదం జరిగిందని ఈ కే భాస్కరరావు, కిందపడి



తలకు ముక్కు చాతి పైన, కుడి చేతికి తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడు ఉండగా వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో11 రోజులు చికిత్స పొందుతూ తిరిగి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకువచ్చి అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి 12 గంటల సమయంలో చనిపోయినాడు, గ్రామస్తులు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ



**గంభీరావుపేట జూలై 2 ( జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ. బీకాం, బీఎస్సీ కోర్సులలో 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటనను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు విడుదల చేశారు. డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రభుత్వ రంగం లోనూ ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు చేస్తున్నటువంటి వ్యక్తులు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదవడానికి మంచి అవకాశంగా భావించి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు , ఓపెన్ ఇంటర్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు మరియు 10 ,2 కోర్సులు ఉత్తీర్ణమైన వాళ్ళు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందడానికి అర్హులు.డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఆన్లైన్లో అప్లై చేసి దరఖాస్తుతో పాటు ఇంటర్మీడియట్ పాసైన సర్టిఫికెట్ మరియు పదవ తరగతి సర్టిఫికెట్లు, అదేవిధంగా కులము, ఆధార్ కార్డు ధృవ పత్రములను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో దరఖాస్తులు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మరియు సమన్వయకర్త వి.వాణి తెలిపారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్ లూమ్

# వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోడం రమణ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 2. (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లోని టెక్స్ టైల్ పార్క్లో మూతపడ్డ పరిశ్రమలను తక్షణం తెరిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోడం రమణ శనివారం అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మూతపడ్డ పరిశ్రమలను తక్షణం తెరిపించాలనీ, 2023 కి సంబంధించిన బతుకమ్మ చీరల సబ్సిడీ బకాయినిలను అందించాలని. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్డర్లకు సంబంధించి పది శాతం నూలు సబ్సిడీని పరిశ్రమలోని అన్ని వర్గాల కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.టెక్స్ టైల్ పార్క్లో కార్మికులకు 1.42 పైసలు కూలి ఇవ్వాలని కోరారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందించారు.



### పిఎం ప్రత్యక్ష ప్రసారం

# వీక్షించిన వ్యవసాయాధికారులు, రైతులు

ముత్తారం ఆగస్టు 02(జనంసాక్షి) ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల నుంచి మండల వ్యవసాయాధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు జి.హారిక, ఎస్.శ్రీలేఖ ఆధ్వర్యంలో, రైతులు శనివారం వీక్షించారు. ఉత్తరప్రదేశ్ వారణాసి నుంచి పిఎం ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఈ సందర్భంగా పిఎం కిసాన్ దఫా నిధులను ప్రధాని నరేంద్ర మోడీ విడుదల చేసి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.



# మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్స్

- ప్రిన్సిపల్ ఏ శ్రీలత



**గంభీరావుపేట జూలై 2 (జనంసాక్షి) :** గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ దమ్మన్నపేట్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం రోజు స్పాట్ అడ్మిషన్స్ సౌకర్యం కల్పించ బడిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీలత తెలిపారు. ఆసక్తి గల వారు సోమవారం రోజు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# గాండ్ల మోహన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంట్నరీ కాలనీ లో ఇటీవల మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్లో గుండె పోటు చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శచి కుటుంబ సభ్యులను ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, చొప్పరి సదానందం, బొంపల్లి రాజయ్య, తోట చంద్రయ్య, సూర్య సమ్మయ్య, కాటన్ సత్యం, వనం రామచంద్రరావు, నాంపల్లి సతీష్, తీగల సమ్మయ్య, ముత్యాల శ్రీనివాస్, కాడిపెల్లి సుమన్ పాల్గొన్నారు.

# శ్రమదానం కార్యక్రమంలో మొక్కలు నాటిన గడ్డం ఇందు ప్రియ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** జోగిపేట్ నెహ్రూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం కార్యక్రమంలో మొక్కలు నాటిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర మూడవ రోజు సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట్ నియోజకవర్గంలో మూడవ రోజు అట్టహాసంగా జోగిపేట్ నేరు ప్రభుత్వ కళాశాలలోని లోని శ్రమదానం లోమొక్కలు నాటిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్గౌడ్, మంత్రి, దామోదర్ రాజనర్సింహ,కాంగ్రెస్ నేతలు కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



**ముస్తాబాద్ ఆగస్టు 03 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పోత్గల్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు తలారి రాణి నర్సింలు ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు.. మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి పనులు, కార్యాచరణపై చర్చించారు. అనంతరం మార్కెట్ యార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు రాగం కొమురయ్య, బొప్ప శంకర్, బద్దిపడగే ప్రతాప్ రెడ్డి, నల్ల బుచ్చయ్య, కదిరి సత్య గౌడ్, లకావత్ మున్న, కుంభాల యాదగిరి రెడ్డి, సుద్దాల రాజయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్ సీడ్స్ వెదజల్లిన విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 02,(జనంసాక్షి) :** మండలం లోని తిమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే సీడ్ బాల్స్ తయారు చేయించడం జరిగింది. ఈ విధంగా తయారైన సీడ్ బాల్స్ని ఫారెస్ట్ అధికారుల సమక్షంలో విద్యార్థులచేత స్థానిక కొండ ప్రాంతంలో అటవీభూమిలో విద్యార్థుల చేత వెదజల్లించడం జరిగింది.ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకి అడవుల ప్రాముఖ్యతని చెట్ల వల్ల ఉపయోగాలను వివరించారు. సీడ్ బాల్స్ తయారు చేయించిన పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ ని ఫారెస్ట్ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల విద్యార్థులు అడవి ప్రాంతంలో ప్రత్యక్ష అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మాకర్ రావు, సెక్షన్ ఆఫీసర్ చైతన్య శ్రీ, బీట్ అధికారి మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, అశోక్, స్వామి, రాజేంద్ర ప్రసాద్, భూలక్ష్మి, సుమతి పాల్గొన్నారు.

### ఆదివరాహస్వామి జయంతోత్సవాలకు

# మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ..ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద చార్యులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు ఆదివరాహ స్వామి జయంతోత్సవాలు ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబుకు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మంత్రి శ్రీధర్ బాబుకు ఆదివారం చిత్రపటాన్ని అందజేశారు.


### కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామికి

# ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం



**పెద్దపల్లి,ఆగస్టు 02(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని ఎంబి గార్డెన్లో శనివారం సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి, గడ్డం వివేక్ వెంకట్ స్వామి ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వినుగొండ శ్రీధర్ పటేల్, సయ్యద్ సజ్జత్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి వివేక్ బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం బారి ర్యాలీతో ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డప్పు, కళా బృందాలతో సభ కార్యక్రమానికి చేరుకున్నారు. సభ అధ్యక్షులు సయ్యద్ సజ్జత్, శ్రీధర్ పటేల్, పలువురు సీనియర్ నాయకులు మంత్రి వివేక్ కుటుంబం పెద్దపల్లి ప్రాంతానికి చేసిన సేవలు కొనియాడారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించిన నాయకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలు పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ సంఘాల నాయకులు మంత్రి వివేక్ ను ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కోనరావుపేట(జనంసాక్షి): కోనరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ పెరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది లబ్ధిదారులకు రూ.12 లక్షల 92 వేల 500/- విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**వీణవంక ఆగస్టు 2 (జనంసాక్షి) :** వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు ఘనంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఎండీ సాహెబ్ హుస్సేన్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధితో,అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీ సైనికునిగా గత మూడు పర్యావారలుగ సేవలందిస్తూ మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సాహెబ్ హుస్సేన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్ల ఆ భగవంతుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,రాచపల్లి సంపత్,మోటం శ్రీనివాస్,అందె కుమార్ తోపాటు నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్‌ని సన్మానించిన మాజీ ఎంపీపీ మారుతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్‌ను శనివారం ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి శాలువాతో సన్మానించారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన దాసరి గట్టయ్య ను సైతం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, బొంపల్లి రాజయ్య, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, సయ్యద్ ఇక్బాల్, కమ్మగోని మల్లయ్య , సామ్రాట్ రాజేష్ పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్‌హౌస్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



**రుద్రంగి ఆగస్టు 2 ( జనంసాక్షి) :** ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు.నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఎంతో ఎదురు చూసినా స్వంత ఇంటి కల నేడూ నెరవేరబోతుదన్నారు.అనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇండ్లు పొందిన ప్రజలు అభిమానంతో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.ఆర్టీసీ ఉచిత బస్సుతో 200కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకుని ఇటివలే సంబరాలు జరుపుకున్నాం.500 లకే సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 20వేల కోట్ల రుణ మాఫీ, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు పక్కగా అమలు చేస్తున్నాం.నేడు వేములవాడ పట్టణంలో అడుగుజాగా లేని 144 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు పథకాలతో లబ్ది పొందుతున్న ప్రజలు ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తున్నారనీ అన్నారు.ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని, అమలు కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం





- కేకు కట్ చేసి సంబరాలు జరుపుకన్న నాయకులు
- అంబేద్కర్ చౌరస్తాలో మహా అన్న ప్రసాద వితరణ

**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** బోధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, సాలూర మండల పార్టీ అధ్యక్షుడు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడంతో పాటు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ, అవినీతి సమాజ స్థాపనతో పాటు బోధన్ నియోజకవర్గ అభవృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలకు పెద్దపీఠ వేస్తూ అర్హులైన ప్రతీ ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గంగాశంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ తో పాటు బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాష, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సాలూరు మండల అధ్యక్షులు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేష్, కాంగ్రెస్ నాయకులు అంకు దాము, ఆదినారాయణ రెడ్డి, శరత్ రెడ్డి, హరికాంత్ చారి, చిరంజీవి, శ్రీకాంత్, అల్లె రమేష్, కుమ్మన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చింటు, పల్లెన్న, సాయిలు, సురేందర్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, ఖాజాపూర్ అశోక్, ఖలీమ్, చిన్నా తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెగడాపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ



**బోధన్, ఆగస్టు 2 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పరస్కరించుకొని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ చేతుల మీదుగా షూస్ లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది సుదర్శన్ స్వంత డబ్బుతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు షూస్‌లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. మెరుగైన విద్యతోపాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్ది సుదర్శన్ విద్యార్థులకు షూస్ లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పెగడాపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మంద నాగరాజు, పోత రెడ్డి, సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు అండగా నిలబడుతాం ..
# ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతాం

- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 02 (జనంసాక్షి) :** పెన్షన్ దారులకు అండగా నిలబడుతామని, ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో అయన వికలాంగులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాటాడుతూ ఈ నెల 5 వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మిదేవి గార్డెన్ లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభకు వికలాంగులు చేయూత పెన్షన్ దారులంతా తరలి రావాలని, ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. అవయవ లోపాలతోఎలాంటి పనులు చేసుకోలేని వారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన వారికి, జీవిత భాగస్వాములైనవారికి, ఇటు కుటుంబంలో అటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం, విషాదకరమని తెలియజేశారు. అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని తెలియ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా వికలాంగుల నాయకులు కుమ్మరి సాయిలు (దివ్యాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు), ఎండీ రియాజ్ నారం బాషెట్టి, అరిగె అశోక్, గంగారాం, ఎండి హైమద్, బైరాపూర్ సాయిలు, బూతుపల్లి గంగారాం పాల్గొన్నారు.

# ఆర్మూర్ జనహిత పాదయాత్ర గ్రాండ్ సక్సెస్



అబద్ధలతో రాజకీయం చేయలేమన్నారు. నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల తెచ్చామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో అగ్రికల్చర్ కళాశాలను తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. గుడులు అంటే బిజెపి సొత్తు కాదని మండిపడ్డారు. దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదని ఉద్ఘాటించారు. ఆర్మూర్ రాజకీయ చైతన్యమున్న ప్రాంతమని, ఎందరో రాజకీయ మహా నాయకులు ఈ ప్రాంతంలోనే పుట్టారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాను పారిశ్రామికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. 20 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రగతిని, లోటుపాట్లను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్రను మొదలుపెట్టామన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల కడుపు నింపే పార్టీ అని చెప్పుకొచ్చారు. మతాలవారీగా, కులాలవారీగా బిజెపి పార్టీ విభజిస్తూ రాజకీయాలు చేస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లా బిజెపి ఎంపీ, ఆర్మూర్ ఎమ్మెల్యే గ్యాస్ సిలిండర్ ను రూ. 500 రూపాయలకు అందజేస్తారా అని ప్రశ్నించారు. మహిళా సంఘాలతో మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలని, ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని చెప్పారు. ఈ జనహిత పాదయాత్రలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్,
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మదన్మోహన్ రావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, శంకర్ నాయక్,మాజీ మంత్రి మధుయాష్కి గౌడ్, వేణు,రవీందర్ రెడ్డి,సహకార సంఘాల రాష్ట్ర చైర్మన్,జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,
బాల్కొండ బాధ్యులు ముత్యాల సునీల్ రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గనుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈరావత్రి అనిల్,ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి నాయక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏబీ శ్రీనివాస్ చిన్న, మున్సిపల్ మాజీ చైర్మన్లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, వైస్ చైర్మన్లు మున్ను భాయ్, లింగాగౌడ్, మండలాల అధ్యక్షులు విజయ్, చిన్నారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు మారా చంద్రమోహన్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, గిరి, చిట్టి రెడ్డి, భూపేందర్, మారుతి రెడ్డి, జిమ్మి రవి, నటరాజ్, రవి కాంత్ రెడ్డి,, ఆర్మూర్, బాల్కొండ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు

## బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మీడియా సమావేశం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లాలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ స్థానిక సంస్థల్లో , విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిసి కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... బీసీలకు స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటివరకు అన్యాయం చేసింది కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలే అని విమర్శించారు. బీసీల పట్ల ఇన్నేళ్లుగా అణచివేత వ్యవహరిస్తూ రెండు పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలు చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో, ఉన్నత విద్యలో , ఉద్యోగాల్లో ఇప్పటికీ బీసీలకు అన్యాయం జరుగుతున్న అధికారంలో ఉన్న పార్టీలు కనీస బాధ్యత లేకుండా వ్యవహరించారని వాపోయారు. గతంలో కాకా కాలేల్కర్ కమిషన్, అధికారికంగా మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ నివేదికను బహిర్గతం చేయని నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు.




మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ హయాంలో కూడా 50 శాతానికి పైగా ఉన్న బీసీ బిడ్డలకు 40 నియమాలతో కూడిన నివేదికను అణచివేసి , ఎక్కడ బిసి బిడ్డలు రాజకీయాల్లోనూ విద్య ఉద్యోగాల్లోనూ ఉన్నత స్థాయికి ఎదుగుతారని కక్షతో మండల్ కమిషన్ నివేదికను అమలు కాకుండా చేశారని గుర్తు చేశారు. ఎందరో బీసీ మహనీయులు మండల్ కమిషన్ అమలుకు అనేక పోరాటాలు చేస్తే భారతీయ జనతా పార్టీ అడ్డుకొని మండల్ ఉద్యమానికి బదులుగా కమాండల్ ఉద్యమానికి తెరలేపి బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయాన్ని గురిచేసిన చరిత్ర భారతీయ జనతా పార్టీదని ధ్వజమెత్తారు. ఇన్నేళ్లుగా బీసీల పట్ల పోరాటం చేస్తుప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం కుమ్మక్కై చోటే బాయ్ - బడే భాయ్ గా రేవంత్ రెడ్డి - మోదీ బీసీ రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వెళ్లిన బీసీ రిజర్వేషన్ల ప్రస్తావన చేయలేదని రేవంత్ రెడ్డి మూడు రోజులు కాదు డిల్లీలో మూడు నెలలైన డిల్లీలోనే ఉండి పోరాడి బీసీ బిల్లుకు ఉద్యమించాలని కోరారు. తమిళనాడు రాష్ట్రంలో బీసీల కోసం 3 నెలలుగా జయలలిత పోరాటం చేశారని నేటితో 50 సార్లు డిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి మాత్రం బీసీ బిల్లుకు కృషి చేయలేదని మండిపడ్డారు. బీసీ బిడ్డల కోసం ఎమ్మెల్సీ కవితక్క ఉక్కు గుండెతో పోరాట పటిమ నింపుకొని 72 గంటల నిరాహార దీక్షకు పునాది వేయడం హర్షణీయం చేస్తున్నట్లు తెలిపారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

జమ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ విషయానికొస్తే 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. అనంతరం నియోజకవర్గంలోని చొప్పదండి ,రామడుగు పాఠశాలల విద్యార్థులు విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పంతో అందజేస్తున్న ఉచిత సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతుందని ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారని , రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తానని పేర్కొన్నారు .సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలతోటే పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేకపోవడంతో చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఇంటి నుండి స్కూల్ వరకు నడిచే అవకాశం లేకుండా సైకిళ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. సైకిల్ వల్ల సమయం ఆదా అవుతుందని, స్పెషల్ క్లాసులకు ఇబ్బంది లేకుండా హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు క్రుషి



చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై మీరంతా తల దించుకుని చదివి భవిష్యత్తులో తల ఎత్తుకునేలా ఉద్యోగాలు చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు పడిన అవమానాలు ఈ ప్రపంచంలోనే ఎవరూ పడలేదని ,తినడానికి తిండిలేకపోయినా, సమాజం ఛీదరించుకున్నా, స్కూల్ లో చదవనీయకుండా హేళన చేస్తే కసితో ఉన్నత చదువులు చదువుకుని అద్భుతమైన భారత రాజ్యాంగాన్ని అందించి మనందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఆయన స్పూర్తితో మీరంతా బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతితోపాటు జిల్లా ఉన్నతాధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ,బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ ,మండల అధ్యక్షుడు మహేష్, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ,నాయకులు బత్తిని ప్రశాంత్, మంచి కట్ల మల్లేష్ రాజన్నల రాజు, గుండేడి శివశంకర్ ,గుర్రం సమ్మర్ రెడ్డి, జిట్ట కుమార్ ,అనుకారి సాయి కృష్ణ ,కోటగిరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.ం



# గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జనంసాక్షి) :**
గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా, శుభాకాంక్షల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి పలువురు అధికారులు, ఉద్యోగులు హాజరై అరవింద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మడి పెల్లి కాళిచరణ్ గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా దారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడుతూ, అరవింద్ రెడ్డి నిబద్ధత, నాయకత్వం ప్రజా సేవ పట్ల చూపుతున్న మక్కువ ప్రతి ఉద్యోగికి



ఆదర్శంగా నిలుస్తురన్నారు. అలాగే, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామస్వామి, కార్యదర్శి శంకర్ ఈ వేడుకలో పాల్గొని అరవింద్ రెడ్డి కి తమ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు ప్రసంగిస్తూ, అరవింద్ రెడ్డి గారి నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి దారి తీయబడుతున్నాయని, ఆయనది ఉద్యమోన్ముఖమైన నాయకత్వమని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి గడ్డం సుధాకర్, రామ్మోహన్, రాంచంద్రారెడ్డి, జోయల్ కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ రోహిత్ భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంషుద్దీన్, రాజు, మహేందర్ రెడ్డి వైశాలి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీఈవో రాజు, కామారెడ్డి నియోజకవర్గ ఎంఈఓ లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఆలయాలు కొనసాగుతున్న భజన కీర్తనలు



**సదాశివనగర్,ఆగస్టు2(జనంసాక్షి) :** సదాశివనగర్ మండలం పద్మాజి వాడి గ్రామంలోని దేవాలయాల్లో భజన కీర్తనలు కొనసాగుతు న్నాయి. శ్రావణమాసం సందర్భంగా నాగుల పంచమి రోజు నుండి హనుమాన్ మందిరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రతిరోజు భజన మండలి సభ్యులు భజన కీర్తనలు చేస్తున్నారు. 21 రోజులపాటు ఆలయాల్లో భజన కీర్తనలు ఆలపించి అనంతరం గ్రామస్తులు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ల జెండా పండుగను నిర్వహిస్తారు.

## వర్షాలు కురవాలని 21 ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**నిజాంసాగర్ ఆగస్టు 2 (జనంసాక్షి) :** వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి సకలజనులు ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో వెలగనూరు, మంగళూరు గ్రామస్తులు 21 హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాడు ఉదయం తమ గ్రామాల్లోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 60 మంది భక్తులు చుట్టుపక్కల గల గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలకు బైకులపై ర్యాలీగా వెళ్లారు. ప్రతి గ్రామంలోని హనుమాన్ ఆలయాల్లో భజనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**నిజంసాగర్ ఆగస్టు 2 (జనంసాక్షి) :** పేదలకు అండగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. శనివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందినటువంటి పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి కి అర్జీలు పెట్టుకోగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చెరువుతో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని అన్నార. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీటు

- **జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన పేదల వైద్యానికి పెద్దపీట వేసిందనడానికి నూతనంగా రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలపడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో ఒక్కో సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందని ఆరోగ్యశ్రీ పథకంలో కొత్త రేషన్ కార్డు లబ్ధదారులకు, మార్పు చేర్పులు చేసుకున్న కుటుంబ సభ్యుల తోపాటు ,రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి యధావిధిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచిందని, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు లబ్ది పొందుతారని అన్నారు. నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ,మంత్రివర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

- **ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు వహించాలి**
- **ఎఫ్ బి ఎస్, పి ఎల్ బి ఎస్ పరీక్షలు ఉచితం డాక్టర్ శ్రీకర్**



**హుజురాబాద్, ఆగస్టు 2 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎండి జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మోడెపు శ్రీకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ లోని శ్రీరామ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ శిబిరానికి హుజురాబాద్ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఎఫ్ బి ఎస్, పి ఎల్ బి ఎస్ ఉచిత పరీక్షలతో పాటు ప్రతి మంగళవారం ఉచితంగా ఓపి చూస్తామని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తాగే నీటిని వేడి చేసుకుని తాగాలని అన్నారు. నేటి సమాజంలో చాలామంది దయాబెటిస్తో బాధపడుతున్నారని, షుగర్ వ్యాధి గ్రస్తులు తప్పకుండా షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవాలని అన్నారు. షుగర్ లెవెల్స్ అధికంగా పెరిగితే చాలా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, ప్రతి నెలకోసారి షుగర్ పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు అని అన్నారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా సుమారు 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆస్పత్రి యాజమాన్యం నంబి భరణి కుమార్, ముష్కే శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది సతీష్, , సునీత, ఐశ్వర్య, అంజలి, శిరీష, సంధ్య, దీపిక పాల్గొన్నారు.

### మండల అధ్యక్షులు
## అన్వర్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ ను శనివారం ఇనగంటి రామారావు, ఫీట్ల గోపాల్, మల్కా రామస్వామి తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబిరు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, కటకం రవి, మల్యాల తిరుపతి, అనవేన లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మల్లాలి



**ఉమ్మడి మేడిపల్లి, జూలై 2 (జనంసాక్షి) :** రైతులు సాంప్రదాయక ఎరువులకు బదులు ఆధునిక వ్యవసాయం వైపు మళ్లీ భూసారాన్ని పెంచి, ఖర్చులను తగ్గించుకొని వ్యవసాయం చేయాలని, భీమారం మండలంలోని రాజలింగంపేట్ గ్రామంలో క్షేత్రస్థాయిలో నానో యూరియా వినియోగం పట్ల శనివారం రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో ఖరీదైన ఎరువులు అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురి చేస్తున్నాయని ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా తీసుకొచ్చిన నానో యురియా రైతులకు ఒక వరమన్నా రు. యూరియా అనేది గ్రాన్యాలర్ యూరియాకు ప్రత్యామ్నంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపంలోని ఎరువు. ఇది సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం చూపిస్తుందని, మొదటి దఫా25-30 రోజుల్లో 500 మిల్లీ లీటర్లు నానో యూరియా 45-50 రోజుల్లో 500 ఎం ఎల్, నానో యూరియా రెండో దఫగా వాడుకోవచ్చని దీనివలన పర్యావరణం హానికరం కాదని రైతులకు వివరిస్తూ మట్టి నాణ్యత చెడిగొట్టదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య గ్రామ రైతులు కోరమండల్ కంపెనీ వారు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనం
## పరిశీలించిన ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్



**సదాశివనగర్ ఆగస్టు 2 (జనంసాక్షి) :** సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల లోకేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడమే కాకుండా రోజుకొక వెరైటీ వంటకాలతో పాటు కోడిగుడ్లు అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ అన్నారు ప్రతిరోజు విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు క్రమశిక్షణగా కూర్చోవాలని ప్రధానోపాధ్యాయి లోకేశ్వర్ విద్యార్థులకు సూచించారు విద్యారులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు తన సొంత ఖర్చుతో లింగంపల్లి నుండి భూంపల్లి కి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులకు తన సొంత ఖర్చు 2,500 విద్యార్థులకు ఆటో ద్వారా సౌకర్యం కల్పించడం జరిగింది అంతేకాకుండా ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ ను గ్రామస్తులు అభినందించారు. తన సొంత బిడ్డలుగా విద్యార్థులను ఇంత చక్కగా తీర్చిదిద్ది తనవంతుగా లింగంపల్లి నుండి భూంపల్లికి చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్‌ను ఉపాధ్యాయ బృందం అభినందిస్తుంది.

## గంభీర్పూర్ గ్రామంకి బస్సు నడిపించాలని వినతిపత్రం



**కథలాపూర్ ఆగస్టు 2 (జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ మరియు తండ్రియల గ్రామం కి కోరుట్ల డిపో నుండి సరైన సమయం లేనందున ఒకే బస్ రావడంతో ప్రయాణికులకు, కోరుట్లలో ఉద్యోగం చేసే వాళ్లకు, విద్యార్థులకు చాలా ఇబ్బందిగా మారడంతో గ్రామ ప్రజలు డిపో మేనేజర్ కి విన్నపం ఇవ్వడం జరిగింది. ఇంతకుముందు రోజుకు రెండు బస్సులు ఉదయం సాయంత్రం పాతవిధముగా నడిపేలా చూడాలని గ్రామస్తులు కోరారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జనం సాక్షి) రాబరీ మరియు దొంగతనాలకు పాల్పడిన అయిదుగురు అంతరాష్ట్ర దొంగల అరెస్ట్ మరియు రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.2025 జూలై 25 నాడు భిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామ శివారు లోగల రెడీమిక్స్ దగ్గర జరిగిన రాబరీకి సంబంధించి క్రైమ్ నం. 263/2025 %ఖ/ం 310(2), 313, 324(4),317(2) దీఛీ% కింద భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది మరియు 2025 జూలై 27 నాడు తలమడ్ల గ్రామం శివార్లో జెన్ అడ్సోర్ప్షన్స్ కంపెనీ లో దొంగతనానికి సంబందించిన క్రైమ్ నం 112/2025 331(4), 305(%ఖ) దీఛీ% భిక్నూర్ పోలీస్ స్టేషన్ లో నమోదయింది. అనంతరం విచారణను పురోగమింపజేసిన భిక్నూర్ పోలీసు అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాలని పరిశీలించి పలు మూలధన ఆధారాలను సేకరించారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి: 2025 జూలై 25 న రాత్రి, బాధితుడు చెపాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లీడర్ లిమిటెడ్ అంతంపల్లి శివార్ బిక్నూర్ మండలం లో గుర్తు తెలియని నిందితులు రెడీమిక్స్ కంపెనీ లోకి చొరబడి ఇద్దరు వాచ్ మాన్ లను బెదిరించి ఒకవ్యక్తి నుండి సెల్ఫోన్ మరియు కంపెనీ లోనే ఐరన్ రాడ్స్ 11,000 విలువైన వస్తువులుఅపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.2025 జూలై 27 న రాత్రి, బాధితుడు జెన్ అట్సోర్ప్షన్స్ కంపెనీ లో గుర్తు తెలియని నిందితులు చొరబడి 15,00,000 విలువైన వస్తువులు అపహరించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి ఏఎస్పీ బి.చైతన్యరెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ సీఐ,సిసిఎస్ ఇన్స్పెక్టర్, భిక్నూర్ ఎస్ఐ లు మరియు సిబ్బంది తో ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, కేసుకు సంబంధించి భిక్నూర్ టోల్గేట్ వద్ద ఒకరిని, మరియు కామారెడ్డిలో నలుగురుని మరియు హైదరాబాద్లో ఒకరిని మొత్తం ఆరుగురుని అనుమానితులుగా నిందితులను అదుపులోకి తీసుకొని, వారు ఇచ్చిన నేరం ఒప్పుకోలు ఆధారంగా, దొంగిలించి హైదరాబాద్లో దాచి ఉంచిన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి వ్యక్తులు పై రెండు కేసులతో పాటు కొన్ని రోజుల క్రితం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాల కు పాల్పడిన ఇంకా 4 నేరాలకు సంబంధించిన వాటిని కూడా ఒప్పుకున్నారు. మరియు అట్టి కేసులకి సంబంధించిన పూర్తి దొంగతనం సొత్తును కూడ స్వాధీన పరుచుకున్నారు.అరెస్టు అయిన నిందితుల వివరాలు:

ఎ1తానే అలీ, తండ్రి మొహమ్మద్ ఔసాన్ అలీ, వయస్సు: 37 వృత్తి: ఐస్‌క్రీమ్ తయారీదారుడు అండ్ కార్మికుడు, ప్రస్తుతం నివాసం: 9-5-1/ఎ/20/1/1, గోల్కొండ బీరమతి బరదరి రోడ్,ఇబ్రహీం బాగ్, జెకె ఫంక్షన్ హాల్ దగ్గర, గోల్కొండ ఇబ్రహీం బాగ్ లైన్స్, హైదరాబాద్, సంబంధిత స్వస్థలం,బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్, ఉత్తరప్రదేశ్, ప్రస్తుతం తాత్కాలికంగా నివాసం: ఆదర్శ్ నగర్, కామారెడ్డి.ఎ2: బిర్జేష్ అలీ, తండ్రి ఔసాన్ అలీ, వయస్సు: 35 . వృత్తి: ఐస్‌క్రీమ్, తయారీదారుడు అండ్ కార్మికుడు, ప్రస్తుత నివాసం: హౌస్ నెం. 9-5-1/ఎ/46, ఇబ్రహీం బాగ్, గోల్కొండ,హైదరాబాద్, సంబంధిత స్వస్థలం బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్, ఉత్తరప్రదేశ్,ప్రస్తుతం తాత్కాలిక నివాసం: ఇందిరా నగర్, కామారెడ్డి ఎ3 సల్మాన్, తండ్రి సలీమ్, వయస్సు: 23 వృత్తి: ఐస్‌క్రీమ్ తయారీదారుడు, కులం: ముస్లిం, స్థిర నివాసం: మంసులాపూర్, పోస్ట్: పితాన్పూర్, నగ్రియా, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్,ఉత్తరప్రదేశ్, ప్రస్తుతం తాత్కాలిక నివాసం: ఇంద్రా నగర్, కామారెడ్డి. ఎ4:మొహమ్మద్ సమీర్, తండ్రి ఇస్లాక్ అలీ, 33, వృత్తి: ఐస్‌క్రీమ్, తయారీదారుడు, స్థిర నివాసం: బాలక్ గ్రామం, మషాసులాపూర్, పితాన్పూర్ పోస్టు, హర్పాల్పూర్, జిల్లా: హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం తాత్కాలిక నివాసం: ఇంద్రా నగర్, కామారెడ్డి సీసీఎల్, చాంద్ బాబు, తండ్రి ఉజ్జేష్ అలీ,17 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: బైక్ మెకానిక్, స్థిర నివాసం: మంసులాపూర్, జిల్లా: హర్దోయ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుతం తాత్కాలిక నివాసం: ఆదర్శ్ నగర్, కామారెడ్డి జిల్లా ఎ6: హసన్ ఖాన్, తండ్రి పేరు: ఫిరోజ్ ఖాన్, 21 కులం : ముస్లిం, వృత్తి: స్క్రాప్ వ్యాపారం, ప్రస్తుత నివాసం: ఇంటి.నెం. 1-4-877/56, భోలాక్‌పూర్, గుల్షన్‌నగర్, ఇంద్రా నగర్, సమీపంలో, ముషీరాబాద్, హైదరాబాద్.స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు:దొంగతనం చేయటానికి ఉపయోగించిన ఆటో మరియు ఫోన్ ల వివరాల ఇట్టి కేసును ఛేదించిన విచారణాధికారి భిక్నూర్ సీఐ ఎమ్. సంపత్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, కామారెడ్డి రూరల్ సిఐ ఎస్. రామన్, భిక్నూర్ ఎస్ఐ డ.ఆంజనేయులు, సి సి ఎస్ ఎస్ఐ ఎండి. ఉస్మాన్, కిషన్, రాజావీరు, సి సి ఎస్ కానిస్టేబుల్ గణపతి, మైసయ్య, స్వామి, రాజేంద్రకుమార్, రవి, భిక్నూర్ సిబ్బంది రజనీకాంత్, రాములు, కిషన్ గౌడ్, గడ్డం నరేష్, రాజేంద్రప్రసాద్, సంజీవ్ కుమార్, తిరుమల లక్ష్మీకాంత్, మేకల నరేష్, లను మరియు వారి బృందాన్ని కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వగలరని పోలీసులు తెలిపారు.



## కరీంనగర్ నగరంలో పోలీసుల మెరుపు నాఖా బందీ

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జనంసాక్షి) :**

శాంతిభద్రతల పరిరక్షణ, నివారణ చర్యల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నగర వ్యాప్తంగా మెరుపు నాఖాబందీ నిర్వహించారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ల వద్ద సుమారు 150 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలు, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ , సరైన ధ్రువపత్రాలు (డాక్యుమెంట్లు) లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమం గురించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ చర్యల ద్వారా నగరంలో నేరాలను నియంత్రించి, ప్రజలకు మరింత భద్రత కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



# అమాయక వ్యక్తుల నుండి డబ్బులు దోచుకుంటున్న దొంగల ముఠా అరెస్ట్

### 9 కేసుల చేదను వివరాలు వెల్లడించిన ఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 2(జనం సాక్షి) సోషల్ మీడియా వేదికగా అమాయకులను లక్ష్యంగా చేసుకొని వారి వద్ద నుండి భారీగా డబ్బులు దోచుకుంటున్న ముఠాను అరెస్ట్ చేసి తొమ్మిది కేసుల ఛేదించి నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగించి అమాయకులను మోసపూరితంగా వలలో వేసి, బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసి మొత్తం తొమ్మిది కేసులను ఛేదించడ%శీ% జరిగింది. 2025 జూలై 25 న ఒక భాదితుని నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు మొదటి కేసు నమోదు చేయబడింది. కేసు యొక్క వివరములు ఏమనగా, కొంత మంది వ్యక్తులు ఒక గ్రూప్ గా ఏర్పడి సోషల్ మీడియా యాప్ ల ద్వారా అమాయకులను పరిచయం చేసుకొని, కామారెడ్డి పట్టణంలోని మేఘా కార్ షెడ్ వద్దకు పిలిపించి, అక్కడ ఫోటోలను తీసి, వాటిని అసబ్యకరముగా మార్చి వాటిని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు సోషల్ మీడియా లలో వైరల్ చేస్తామని బయభ్రాంతులకు గురి చేసి, వారి వద్ద నుండి ఫోన్ పే ద్వారా బలవంతంగా డబ్బులు వసూలు చేసినారని వచ్చిన ఫిర్యాదు పై కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.ఈ కేసు నమోదుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న కొంత మంది భాదితులు ఇదే విధంగా మోసపోయినట్లు ఫిర్యాదులు ఇవ్వగా, ప్రస్తుతం 9 కేసులు నమోదయ్యాయి, వాటి వివరాలు:కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధి: 6 కేసులు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధి: 2 కేసులు నిజామాబాద్ %×% టౌన్ పోలీస్ స్టేషన్: 1 కేసు ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి, జిల్లా ఎస్పి సూచనలతో, ఎ ఎస్ పి చైతన్య రెడ్డి, కామారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ , పట్టణ ఎస్సై లు ఇన్వెస్టిగేషన్ ప్రారంబించి అట్టి బాదితుల వద్ద నుండి ఫోన్ పే చేపించుకున్న ఫోన్ నెంబర్లు పరిశీలించి, సి డి ఆర్ అనాలసిస్ చేసి ఇట్టి నేరాలు చేసిన నేరస్తులను గుర్తించడం జరిగింది.అట్టి వ్యక్తుల కోసం వెతుకుతుండగా, అట్టి వ్యక్తులు 2025 ఆగస్టు 2 నాడు రైల్వే స్టేషన్ లో ఉండి ఎక్కడికో వెలుతున్నారని సమాచారం మేరకు, రైల్వే స్టేషన్ వెల్లి అక్కడ వారిని గుర్తించి పట్టుకొని విచారించగా మొత్తం ఐదుగురు వ్యక్తులు ఇట్టి నేరాలు చేసినట్లు వారు ఒప్పుకున్నారు.నేరస్తుల వివరాలు:షేక్ జోహేబ్ తండ్రి షేక్ ఉస్మాన్ 19, కులము: ముస్లిం, వృత్తి: విద్యార్థి హౌస్ నెంబర్ 1-4-8 ఓల్డ్ బస్టాండ్ ఉస్మాన్ పుర -కామారెడ్డి,షేక్ సోహెల్ తండ్రి రషీద్ వయసు 27, కులము: ముస్లిం, వృత్తి: లేబర్, నివాసం: ఇంటి నెంబర్ 48చంద్రంపేట్ గ్రామం సిరిసిల్ల మండలము మరియు జిల్లా, మహమ్మద్ మిరాజ్ పాషా తండ్రి మహమ్మద్ సలీం పాషా, 38. ముస్లిం : వృత్తి కార్ గ్యారేజ్ నివాసము : వాంబే కాలనీ కామారెడ్డి , సయ్యద్ ముజఫర్ ఆలీ తండ్రి మహమ్మద్ అలీ, వయసు: 38. కులము: ముస్లిం, వృత్తి: వ్యాపారం, నివాసం: హౌస్ నెంబర్ 1-14-17 ఇందిరానగర్ కాలనీ కామారెడ్డి.

ఒక మైనర్. పై వ్యక్తులు గతం లో కూడా ఇదే విదంగా అమాయక వ్యక్తులను నమ్మించి కామారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల,ఆదిలాబాద్ మరియు నిజామాబాద్ జిల్లా ల పరిదిలో పిలిపించుకొని కొట్టి వారి వద్ద నుండి డబ్బులు ఫోన్ పే చేపించుకున్నారు, ఇట్టి విషయం లో జైలు కి వెళ్ళడం జరిగింది. అదే విధముగా ఈ నేరస్తుల మూలముగా ఎవరైనా మోసపోయి ఉన్నట్లయితే సంబదిత పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయగలరు. వారి యొక్క వివరములు గోప్యముగా ఉంచబడుతాయని తెలిపారు.ప్రస్తుతం ఇట్టి ఐదుగురు వ్యక్తుల వద్ద నుండి రు. 96,350/- నగదు మరియు నేరం చేయుటకు ఉపయోగించిన 6 సెల్ ఫోన్లను స్వాదినం చేసుకోనైనది.ఇకపై ఎవరైనా కూడా కామారెడ్డి జిల్లాలో ఈ తరహ నేరం చేయడానికి ప్రయత్నించిన గాని లేదా నేరం చేసిన గాని వారిని ఆధునిక సాంకేతిక పద్దతుల ద్వార పట్టుకోవడం జరుగుతుంది. అదేవిధంగా నేరస్థులను కోర్టు ముందు ప్రవేశ పెట్టి కచ్చితంగా వాళ్లకు శిక్షలు పడే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలియజేసినారు. ఎవరికైనా ఆపద సమయంలో కానీ, అనుమానితులు కనిపించిన సమయంలో కానీ, లేదా నేరం జరిగిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేయగలరు. ఇలా వెంటనే సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వడం ద్వారా నేరస్థులను వెంటనే పట్టుకునే అవకాశం కలదు. ఈ కేసును చేధించడములో చాకచక్యముగా వ్యవహరించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, సిసిఎస్ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎండి ఉస్మాన్. ఎస్ ఐ పి, కామారెడ్డి పట్టణ ఎస్ ఐ లు నరేష్, వినయ్ సాగర్, శ్రీరామ్, బాల్ రెడ్డి మరియు రాజారామ్ మరియు సి సి ఎస్ సిబ్బంది మైసయ్య, రవి, పోలీస్ స్టేషన్ సిబ్బంది కమలాకర్, నరేష్, రాజు నాయక్, భాస్కర్, రమేష్, రవి, నవీన్, అనిల్, ప్రవీణ్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ సవరణ , నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు



**ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,ఆగస్టు 02(జనంసాక్షి) :** ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణ లో ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు.బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డు లో పేరు అక్షరాల సవరణ,పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ చేసి ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ ,21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని,కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ముత్తారం,ఆగస్టు 02(జనంసాక్షి) :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం పి. హెచ్.సి ను ఆకస్మికంగాలి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

**కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు**

- ✧ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు
- ✧ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్



**సుల్తానాబాద్,ఆగస్టు 02(జనంసాక్షి) :** మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సుల్తానాబాద్ కమిషనర్ తిప్పరాజురమేష్ తెలిపారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపల్ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో 100 రోజుల ప్రణాళికలో,భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు, వాటర్ సప్లై సిబ్బందికి, బిల్ కలెక్టర్లకి, ఆర్ పి లకు గరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో,ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్, మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరి యోగక్షేమాలు చూసే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయంలో వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టామని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని కమిషనర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తో పాటు మేనేజర్ అలీమొద్దీన్, ఏ ఈరాజ్ కుమార్,వార్డు ఆఫీసర్స్,వైద్య సిబ్బంది డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్.సింధుజ, ఎల్ టిశ్రీనివాస్ , స్వప్న , హెచ్ విఎలెజబెత్,ఏఎన్ఎం సరస్వతి, వినోద,ఆశా కార్యకర్తలు, మరియమ్మ, రమ,స్వప్న,రమ,శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# నీరటి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి సన్మానానికి తరలిన యువకులు



**సుల్తానాబాద్,ఆగస్టు 02(జనంసాక్షి) :** రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆత్మీయ సన్మాన కార్యక్రమం పెద్దపల్లి ఎంబి గార్డెన్ లో శనివారం జరగగా, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నీరటి శంకర్ ఆధ్వర్యంలో దాదాపు 100 బైకులతో పూసాల నుండి బయలుదేరి పెద్దపల్లికి తరలి వెల్లారు.ఈ కార్యక్రమంలో కనుకుంట్ల శ్రీనివాస్, ఈర్ల రమేష్, చొప్పరి వెంకటేష్, చోక్కల సాయి కిరణ్, కలవేన స్వామి, మామిండ్ల రాకేష్, లక్ష్మణ్, పోసవేణిమల్లేష్ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని



**సుల్తానాబాద్,ఆగస్టు 02(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ఐపీఎస్ పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననుంది. రామగుండంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో కె శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది.రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఎంపికైన విద్యార్థిని ఈనెల 3వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో స్కూల్ స్టూడెంట్ లీడర్ ఎన్నికలు



**సుల్తానాబాద్,ఆగస్టు 02(జనంసాక్షి) :** పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాలలో శనివారం స్కూల్ స్టూడెంట్ లీడర్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలని ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్,డైరెక్టర్ సుజాత,ఉమరాణి వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్,వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యామ ఉపాధ్యాయులు ఇక్బాల్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అక్కడే ఉంటాడు..!

**- నిరుపేద మహిళ అంతక్రియలకు ఆర్థిక సహాయం చేసిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్**

**- ఔదార్యాన్ని చాటుకున్న తాళ్లపల్లి**

**సుల్తానాబాద్,ఆగస్టు 02(జనంసాక్షి) :** మండలం లోని,నీరుకుల్ల గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయ్యాల శంకరమ్మ అనారోగ్యంతో మరణించగా అక్కడి స్థానిక బి ఆర్ఎస్ నాయకులు బూరుగు వీరన్న గౌడ్ సంప్రదించగా వెంటనేస్పందించిన, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,దహన సంస్కారాలకు గాను, 2,000ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ మీడియా తో మాట్లాడుతూ ఎక్కడ ఆపద ఉన్న, అవసరం ఉన్న అక్కడ తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఉంటాడు అని ప్రతి గ్రామం లో స్థానిక నాయకుల ద్వారా గత 6 ఏళ్లుగా నిరుపేదలకు పెళ్లి, విద్యా ,వైద్యం, క్రీడలు, నిరుపేద ప్రజలకి సహాయ సహకారాలను అందిస్తున్నామని ఎల్లపుడూ అందిస్తామని తెలిపారు. కాగా ఆర్థిక సహాయం చేసి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.



# జులైలో జరిగిన 30 31 మెడికల్ బోర్డు అన్యాయం! అక్రమం!!

**వెంటనే రీమెడికల్ నిర్వహించి కార్మికులందరిని అన్‌ఫిట్ చేయాలి**

**ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**-పాజెక్టు మేనేజర్‌కు వినతి పత్రం అందజేత**



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 02 (జనంసాక్షి) :** జూలై జరిగిన 30,31న మెడికల్ బోర్డులో చాలా మంది కార్మికులకు అన్యాయం జరిగిందని ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆర్జీ-3 ఏరియా ఓసిపీ-1 ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగులో ఆయన మాట్లాడుతూ 9నెలలు 52మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి కోత పెట్టి చివరకు కేవలం ఐదుగురిని మాత్రమే ఇన్వాలిడేషన్ చేయడంలో అంతర్యం ఏమిటన్నారు. 47 మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని తిరుపతి యాదవ్ మండిపడ్డారు. ఫిట్ అయితే 9నెలలు క్రితమే వాళ్ళ పని వాళ్ళకిస్తే 9నెలల జీతం దగ్గరదగ్గరగా 15 నుండి 20 లక్షల రూపాయల జీతం నష్టం నష్టపోకుండా ఉండేవారన్నారు. 52 మంది కార్మికులు ఇప్పటికే హయ్యర్ రిఫరెల్‌కు పోయినవారిని 9నెలలు అన్ ఫిట్‌లో ఉంచి ఇప్పుడు ఫిట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే వీళ్ళందరికీ మళ్ళీ మెడికల్ బోర్డు నిర్వహించి అందరికీ అనిఫిట్ చేయాలని ఐఎన్టియూసి డిమాండ్ తరుపున చేశారు. ఈ అక్రమ ఫిట్ మీద ఐఎన్టియూసితో పాటు సింగరేణి కార్మికులందరికీ అనుమానాలు ఉన్నాయన్నారు. రెండు సంవత్సరాల సర్వీస్ ముందుగా మెడికల్ కావాలి అని దరఖాస్తు పెట్టుకున్న కార్మికులకు హైదరాబాదు డాక్టర్లు, కొత్తగూడెం డాక్టర్లు కాకుండా ప్రతి ఏరియా హాస్పిటల్‌లో ఎక్కడి వారికి అక్కడే మెడికల్ పెట్టుకున్న ప్రతి కార్మికున్ని అన్ఫిట్ చేస్తే మెడికల్ దందానే ఉండదన్నారు. అదే కాకుండా మళ్లీ ఇందులో డిజిగ్నేషన్ ప్రొటక్షన్ లేకుండా ఓవర్మెన్లను, సర్దార్లను, ఫిట్టర్, ఎలక్ట్రిషన్ అందర్నీ జనరల్ అసిస్టెంట్ గా డీప్రమోట్ చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు. హైడెసిగ్నేషన్ కార్మికులను జనరల్ అసిస్టెంట్‌గా మార్చి వారిని మానసిక క్షోభకు గురిచేస్తే హార్ట్ ఎటాకులు రావచ్చు. సూసైడ్‌కు పాల్పడవచ్చుని ఈ బాధ్యత యాజమాన్యందే అని తిరుపతి హెచ్చరించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం మాట్లాడాలి. మైనింగ్, టెక్నీషియన్లకు డెసిగ్నేషన్ ప్రొటక్షన్ మాట్లాడామని, వారికి వారివారి పనుల్ని ఇచ్చే విధంగా ఒప్పందం చేసామని పేపర్లో, మీటింగ్లో అదరగొట్టారు. ఇదేనా మీరు చేసుకున్న అగ్రిమెంట్ తీవ్రంగా ఖండించారు. 52మంది కార్మికులను సింగరేణి సంస్థ ఆదుకోవాలని వారిని తిరిగి అన్ఫిట్ చేయాలని ఐఎన్టియూసి డిమాండ్ చేస్తుందని, మరియు సంస్థ గడించిన లాభాల వాటను వెంటనే 35% ప్రకటించాలని 12 సమస్యలన్నింటిని ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, సంస్థ సీఅండ్ఎండి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సయ్యద్ సలీం, జక్కుల చంద్రయ్య, రవి కుమార్, శశి, నాగరాజు, యం.ప్రభాకర్ రెడ్డి, బి.సంపత్, చారి, కుమార్ స్వామి, సమ్మిరెడ్డి, జంజర్ల తిరుపతి, అన్వర్, ఓదెలు, రాయలింగు, రాజేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- వేములవాడలో 144 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ**

**- పట్టణ అభివృద్ధికి 150 కోట్లు:ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ,ఆగస్టు 2 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో 144 మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. బస్ డిపో పక్కన ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలంలో ఈ ఇంటి పట్టాలు లబ్దిదారులకు అందించారు. గత ప్రభుత్వ హయంలో నిర్మించి ఖాళీగా ఉన్న ఇండ్లను ఇప్పుడు పేదలకి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు నిజం అవుతున్నాయి. కాంగ్రెస్ అంటే పేదల ప్రభుత్వం గత 10 ఏళ్లలో పేదలకే ఇళ్లు ఇవ్వని పాలకులు, ఇప్పుడు విమర్శలు చేయడం శోచనీయం అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 144 ఇళ్ల నిర్మాణానికి మిగిలిన రూ.5.63 కోట్లను విడుదల చేసి పనులు పూర్తి చేస్తోంది అన్నారు. వేములవాడ అభివృద్ధిపై మాట్లాడుతూ, రాజన్న ఆలయానికి రూ.150 కోట్లు, అన్నదాన సత్రానికి రూ.35 కోట్లు, భీమన్న ఆలయాలకు రూ.3 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. మూలవాగుపై మూడవ వంతెన నిర్మాణానికి డబ్బులు మంజూరయ్యాయని తెలిపారు. వేములవాడ పట్టణంలో 2వేల మందికి ఇంకా ఇళ్లు అవసరమయ్యే పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అందరికీ ఇండ్లు కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల కోసం ఉచిత బస్సు సేవలు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మీ ఆశీర్వాదాలతో గెలిచిన నేను మీ బిడ్డగా ముందుకు వెళ్తా మీ సమస్యలు చెప్తే పరిష్కారానికి సాయిపడతా అని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్, మాజి కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఆర్జీ-2 ఏరియాలో 108శాతం బొగ్గు ఉత్పత్తి

**ఏరియా జిఎం బి.వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 02 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జూలై మాసానికి 108శాతం సాధించిందని జీఎం బండి వెంకటయ్య తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను శనివారం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. జూలై మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 6,80,500 టన్నులకుగాను 7,31,702 టన్నులు సాధించి 108శాతం, ఓబీ వెలికితీతలో 39,00,000 క్యుబిక్ మీటర్లగాను 39,80,550 క్యూభిక్ మీటర్లతో 102శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 19,87,900 టన్నులకుగాను 26,57,533 టన్నులు 134శాతం, ఓబీ వెలికితీతలో 1,97,50,000 క్యుబిక్ మీటర్లగాను 1,90,92,165 క్యూభిక్ మీటర్లతో 97శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే జూలై మాసంలో ఓసిపి-3 సిహెచ్‌పి నుండి 7,17,011 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. జూలై మాసంలో కంపనీ మొత్తంలో అత్యదిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించి ఆర్జీ-2 ఏరియాను మొదటి స్థానంలో నిలిపిన ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరములో ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు వారు తెలిపారు. అలాగే ఈ మాసంలో గైరుహాజరు ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్, క్వార్టర్‌లేని వారికి మరియు మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# ఆర్జీ-2లో క్వార్టర్స్ కౌన్సిలింగ్



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 02 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా, జిడికే 11 ఇంక్లైన్. ఓసిపి-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ అఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ డిజిఎం (పర్సనెల్) అరవింద్ రావు కౌన్సిలింగ్ నిర్వహించారు. శనివారం సీఈఆర్ క్లబ్‌లో జరిగిన ఈ కౌన్సిలింగ్ ప్రారంభించి మాట్లాడారు. ఇందులో 518 క్వార్టర్లకుగాను 114మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కి 48 మంది హాజరైనట్లు తెలిపారు. అందులో 42మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం నలివెల్లి వేణుగోపాల్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఆన్లైన్ డిజిటల్ విద్యకు శ్రీకారం

**- నీట్, ఐఐటీ ఫౌండేషన్, జేఈఈ శిక్షణ తరగతులకు ఉచిత ఆన్లైన్ క్లాసులు ప్రారంభం**

వేములవాడ,ఆగస్టు 2 (జనంసాక్షి): వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల-కళాశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ డిజిటల్ విద్యా కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీట్ మెడిసిన్, ఐఐటీ ఫౌండేషన్, జేఈఈ కోర్సులకు ఉచితంగా శిక్షణ తరగతులు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా చూసుకుంటూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దృష్టితో అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఇఓ వినోద్ కుమార్, అర్బన్ మండల తాసిల్దార్ విజయ ప్రకాష్ రావు, జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ప్రిన్సిపాల్ శ్యామల, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.